పేదల సంక్షేమం కోసం కృషి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, ఆగస్టు 10 : పేదల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శనివారం వెంగళరావునగర్ నగర్‌లో డివిజన్‌కు సంబంధించిన 21 మంది కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు మొత్తం రూ.21,02,436 లను ఆయన పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ కింద ఐదుగురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్,అంబటి రామకృష్ణ,పూజారి బాలరాజు, ఆంజనేయులు,బాలు,షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్,కార్పొరేటర్ దేదీప్య విజయ్

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

జూబ్లీహిల్స్ నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ లో రూ.27 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేయించి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ..మధురానగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్,కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

పేదల గుడిసెలు కూల్చివేస్తారా..!

అధికారులపై ఎమ్మెల్యే దానం ఆగ్రహం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, ఆగస్టు 10 : దశాబ్దాలుగా స్థిర నివాసం ఏర్పర్చుకొని జీవిస్తున్న పేదల ఇండ్లను ఎలా కూల్చివేస్తారని ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈవీడీఎం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుబ్రహ్మనగర్‌లో పేదల గుడిసెలను కూల్చివేయడాన్ని ఖండించారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గురుబ్రహ్మనగర్ బస్తీలో అక్కడ నివసించే పేద ప్రజలకు ఉన్న చోటే ఇండ్లు కట్టివ్వాలన్న ఉద్దేశంతో జేఎన్‌యుఆర్‌ఎం పథకం కింద ఇండ్లు మంజూరు చేశారన్నారు. గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, సామాజిక, ఆర్థిక సర్వే చేసి అర్హులైన సుమారు 150 మందికి పట్టాలిచ్చారన్నారు.ఇప్పుడు ఆ స్థలం పార్కు స్థలమంటున్నారని, ఈవీడీఎం అధికారులు ప్రభుత్వం ద్వారా చేయాల్సి ఉండగా, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కూల్చివేయిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. ప్రైవేట్ వ్యక్తులతో ఈ స్లమ్‌ను తొలగించాలన్న కుట్ర జరుగుతుందని ఆరోపించారు.

ఈ ప్రాంతంలో ఆదివాసీలే ఎక్కువగా జీవిస్తున్నారని, వారి ఇండ్లను కూలగొట్టడం బాధాకరమన్నారు. స్లమ్‌లో ఉన్న ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని, పట్టాలను పరిశీలించిన తరువాతే కూల్చివేతలు చేయాలన్నారు.

వయనాడ్ ఘటన మానవ తప్పిదమే

ఐదు దక్షిణ రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్పు: గ్రేస్ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దిలీప్ రెడ్డి

ఖైరతాబాద్, ఆగస్టు 10 : కేరళాలోని వయనాడ్ ఘటన మానవ తప్పిదమేనని నిపుణులు అభిప్రాయపడ్డారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రీవాల్యుయేషన్, గ్రీన్ అలయెన్స్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ ఈస్టర్న్ ఘాట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రేస్ అధ్యక్షుడు ఆర్. దిలీప్‌రెడ్డి, రచయిత పబ్లిక్ పాలసీ విశ్లేషకులు, అంతర్జాతీయ జీవ వైద్య నిపుణులు డాక్టర్ కె. తులసీరావు, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రీవాల్యూషన్ అధ్యక్షులు కె. లక్ష్మారెడ్డితో కలిసి మాట్లాడుతూ కేరళలో వరదలు మితిమీరిన మానవ జోక్యం వల్ల సహజ పర్యావరణ వ్యవస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. వయనాడ్ పచ్చని కొండలు, కాఫీ తోటలు, జీవ వైవిధ్యానికి ఎంతో ప్రసిద్ధి చెందిందని, అయితే అటవీ నిర్మూలన, పట్టణీకరణకు తోడు వాతావరణ మార్పు ఫలితంగా గణనీయమైన ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. ఒకప్పుడు దట్టమైన అరణ్యాలతో కప్పబడిన పర్వత సానువులు కాఫీ, టీ తోటలుగా మారాయని, చట్టవిరుద్ధమైన మైనింగ్, రోడ్లు, పర్యాటకం ఈ పర్వతాల వాలులను సాధారణ వర్షపాతంలోనూ కొండచరియలు విరిగిపడేలా చేసిందన్నారు. ఇది కేవలం ఆ రాష్ట్రానికే కాదని, తూర్పు కనుములు కలిగిన ప్రాంతాలన్నింటిలో అలాంటి ముప్పు పొంచి ఉందన్నారు. ముఖ్యంగా తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్నాటకలో ఇలాంటివి జరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలు పర్యావరణ చట్టాలను, వాటి అమలును బలోపేతం చేయాలన్నారు.

ఎయిర్‌పోర్టులో 10కే రన్ ప్రారంభం

ఎయిర్‌పోర్టులో10కే రన్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి రాంమోహన్‌నాయుడు

శంషాబాద్ రూరల్ : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శనివారం బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కే మారథాన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 కే మారథాన్‌తో విమానయాన భద్రత కీలకమైన ప్రాముఖ్యతను వివరించారు. మారథాన్‌లో బీసీఏఎస్,సీఐఎస్ఎఫ్,గోయల్ ఇతర వాటాదారులతో సహా హైదరాబాద్ ఎయిర్‌పోర్టు సిబ్బంది 700 మంది రన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టులలో భద్రతను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ ఫణికర్,అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

'దళితులలో ఉప వర్గీకరణను అడ్డుకోవాలి'

ఖైరతాబాద్, ఆగస్టు 10 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దళితులలో ఉప కులాల వర్గీకరణను అడ్డుకోవాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి చైర్మన్ జి. చెన్నయ్య నేతృత్వంలో ప్రతినిధుల బృందం కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు పశుపతి కుమార్ పరాస్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, ఆగస్టు 10 : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు శనివారం తన నివాసం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు వైద్యసహకారం అందిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది బాధిత కుటుంబ సభ్యులకు రూ. 8,62, 500ల చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో చంద్రారెడ్డి, నీరటి రాజుముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు దండు ఇస్తారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. **మున్సిపాలిటీ పరిధిలో..** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్, కౌన్సిలర్లు ఆయిల్‌కుమార్,జాంగీర్‌ఖాన్, అజేయ్, భద్రునాయక్, నాయకులు వెంకటేశ్‌గౌడ్,మురళి, ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

'కనీస వేతనాలు అమలు చేయాలి'

హిమాయత్‌నగర్,ఆగస్టు10: రాష్ట్రంలోని మెడికల్ రంగంలోని ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్(ఎంఎల్ హెచ్‌పీ)లకు కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఎంఎల్‌హెచ్‌పీల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. అతి తక్కువ వేతనాలు పొందుతూ విధులు నిర్వహిస్తున్న వీరు అనేక ఇబ్బందులు పడుతున్నారని,హెల్త్ ఇన్సూరెన్స్ సైతం లేకపోవడం అన్యాయ మన్నారు.ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కారం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నేత తోట రామాంజనేయులు,ఎంఎల్ హెచ్‌పీ యూ నియన్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఆస్పియ, రాష్ట్ర అధ్యక్షుడు సందీప్, నాయకులు జోసెఫ్,చంద్రకళ,నవీన్,పవన్ వర్మ,ప్రవీణ్‌కుమార్,రాజ్‌గౌడ్, అక్షయ్, లక్ష్మి, సంధ్య, నందకుమార్, కిశోర్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 14 నుంచి వరల్డ్ హిస్టరీ కాంగ్రెస్

ఖైరతాబాద్, ఆగస్టు 10 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సెప్టెంబర్ 14 నుంచి పుదుచ్చేరి వరల్డ్ హిస్టరీ కాంగ్రెస్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి, పాండిచెర్రి ఠాగూర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హిస్టరీ విభాగాధిపతి డాక్టర్ సందీప్ కె. దాసరి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భావితరాలకు వెనుకటి తరాలు గురించి తెలియాలంటే చరిత్ర ఎంతో అవసర మన్నారు. చరిత్ర లేనిదే మనుగడ అసాధ్యమని, ప్రతి ఒక్కరూ మన చరిత్రను అధ్యయనం చేయాలన్నారు. ఈ సమావేశంలో నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ సి. చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులు డాక్టర్ వి. గుణశేఖరన్, డాక్టర్ షేక్ అబ్దుల్ తాహా, స్వేతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరు పనులు అడ్డగింత

ఎర్రగడ్డ, ఆగస్టు 10: బోరబండ డివిజన్ వినాయకరావునగర్ బస్తీలో ఓ ఇంటి యజమాని శనివారం తన ఇంటి ముందున్న రోడ్డుపై బోరు వేయించటానికి ప్రయత్నించాడు. బోరు పనులకు సంబంధించి వాహనం అక్కడికి రాగా, విషయం తెలుసుకున్న బస్తీవాసులు సదరు వ్యక్తిని అక్కడ బోరు వేయవద్దని నిలదీయడంతో...ఏమిచేయలేక ఆ యజమాని బోరు వాహనాన్ని వెనక్కి పంపించేశాడు.

మాజీ కార్యదర్శి రామచంద్రారావు మృతి బాధాకరం

సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మాజీ కార్యదర్శి,కోశాధికారి ధూళిపాల సీతారామచంద్ర రావు(89) శనివారం తెల్లవారు జామున 4 గంటలకు కొండాపూర్‌లోని సీ.ఆర్.ఫౌండేషన్‌లో మృతి చెందారు. హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ఆయన భౌతికకాయాన్ని ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిల్లో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి,జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా,జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ నేతలు పల్లా వెంకట్‌రెడ్డి,డాక్టర్ టి.సురేష్‌బాబు,డాక్టర్ బి.వి.విజయలక్ష్మి,పి.జే.చంద్రశేఖరరావు,సీఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్,డాక్టర్ కె.రజిని,డాక్టర్ ప్రతిభ,కేశవరావు తదితరులున్నారు. – హిమాయత్‌నగర్

ప్లాస్టిక్ తో పర్యావరణానికి పెనుముప్పు

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుందని.. చెరువుల్లో చేరుతున్న ఈ ప్లాస్టిక్ వ్యర్థాలతో భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడతాయని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ ప్రెసిడెంట్ రోటేరియన్ బాలకోటరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని లంగర్‌హౌస్ తలాబ్ వద్ద 30 మందికిపైగా వలంటీర్లతో లేక్ క్లీనింగ్.. పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు చెరువు పరిసరాల్లోని ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు, డిస్పోజబుల్ ఫుడ్ ప్లేట్లు, గ్లాస్ బాటిల్స్, నాన్-బయోడిగ్రేడబుల్ మెటీరియల్, ఇతర చెత్త.. వ్యర్థాలను పెద్ద ఎత్తున తొలంగించారు. – వెంగళరావునగర్

శివశంకర్ కృషితోనే ...బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు

ఖైరతాబాద్, ఆగస్టు 10 : బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్ల ఫలాలు జస్టిస్ పుంజాల శివశంకర్ కృషి ఫలితమేనని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. లడ్డీకాపూల్‌లో శనివారం దివంగత జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చంద్రకుమార్ మాట్లాడుతూ మండల్ కమిషన్ రిపోర్టు అమలు కోసం శివశంకర్ కీలక పాత్ర పోషించారన్నారు. బీపీ మండల్, పుంజాల శివశంకర్‌లు బీసీలకు రెండు కండ్ల లాంటి వారన్నారు. ప్రొఫెసర్ తిరుమలి మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం చాలా లౌక్యంగా, ఊహాత్మకంగా బీసీ ఉద్యమాన్ని ముందకు తీసుకురావాలన్నారు. ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ బీసీ అయినందున ఎక్కడా శివశంకర్ చరిత్ర లిఖించలేదని, నిజానికి ఆయ జీవితం పాఠ్యాంశ పుస్తకాల్లో ఉండాల్సిందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు దుర్గం రవీందర్, దేవళ్ల సమ్మయ్య, ప్రముఖ కళాకారులు వరంగల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

13న మందకృష్ణ నేతృత్వంలో ర్యాలీ

ఖైరతాబాద్, ఆగస్టు 10 : ఎస్సీ వర్గీకరణ సాధించడాన్ని హర్షిస్తూ ఈ నెల 13న నగరంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేశ్ మాదిగ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ వర్గీకరణ సాధించుకొని ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.

ప్రమాదం జరిగినా.. పట్టించుకోరా..!

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 10: ప్రధాన రహదారులపై విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకుండాపోతుందని మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికురాలిని నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు జి.సరస్వతిని శనివారం ఉదయం బైక్‌పై స్పీడ్‌గా వచ్చిన ఓ వ్యక్తి ఢీకొట్టగా,ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ఆమె కోమాలోకి వెళ్లినట్లు డాక్టర్లు పేర్కొన్నారు.ఇంత ప్రమాదం జరిగినా అమెను ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి.ఆనంద్, ఏ.రాజు ఉన్నారు.

యువకుడు అదృశ్యం

నరేష్(ఫైల్)

శంషాబాద్ రూరల్, ఆగస్టు 10 : యువకుడు అదృశ్యమైన ఘటన శనివారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మదన్‌పల్లి కొత్తతండాకు చెందిన కొప్పె శెట్టి నరేష్(24) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 8న రాత్రి 10 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రపోయాడు. మరుసటి రోజు ఉదయం 4 గంటల సమయంలో చూస్తే నరేష్ కనిపించ లేదు. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బోనాల పండుగకు ఏర్పాట్లు

వెంగళరావునగర్,ఆగస్టు 10: జూబ్లీహిల్స్ డివిజన్ బాలిరెడ్డినగర్‌లో బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా చేపడుతున్నట్లు కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రోడ్డు పనులు, స్ట్రీట్ లైట్ పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. శనివారం రోడ్డు పనులను పరిశీలించగా స్థానికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

ఎంజీఐటీలో ముసిగిన ఆపాచే కాఫ్కా సదస్సు

మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగం నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎఫ్‌డీపీ) ఆపాచే కాఫ్కాపై నిర్వహించిన సదస్సు శనివారం ముగిసింది. ఈ నెల 6 నుంచి 10 వరకు కాఫ్కా పంపిణీ అయ్యే ఈవెంట్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫారమ్ గురించి ఫ్యాకల్టీకి సమగ్ర అవగాహన అందించడమే ముఖ్య ఉద్దేశం. కాఫ్కా నిర్మాణం, బ్రోకర్స్, టాపిక్‌లు, ప్రొడ్యూసర్ల గురించి వివరణ ఇవ్వబడిందని, రియల్ టైమ్ డేటా ప్రాసెసింగ్‌లో వాటి ఉపయోగాలపై వివరించారు. – మణికొండ, ఆగస్టు 10:

ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభం

కుటుంబ సభ్యులతో కలిసి నూతన కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

వెంగళరావునగర్, ఆగస్టు 10 : ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు.. సేవలను మరింత చేరువ చేసేందుకు యూసుఫ్‌గూడ డివిజన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తెలిపారు. నవోదయ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయానికి శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు శనివారం నుంచి ప్రజలు తమ వినతిపత్రాలను నూతన కార్యాలయంలో అందజేయాలని కోరారు.

మధురానగర్ ఇన్‌స్పెక్టర్ గా శ్రీనివాస్

వెంగళరావునగర్, ఆగస్టు 10:మధురానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గా జి.శ్రీనివాస్‌ను నియమిస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. 2009 బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ ఛందానగర్,అఫ్జల్‌గంజ్,ఎస్.ఆర్.నగర్,హుమాయూన్ నగర్, కామటిపుర, అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గా చేసి..అనంతరం ఐటీ సెల్ నుంచి మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ పై రానున్నారు. .సోమవారం మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతులు చేపట్టనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

'హర్ ఘర్ తిరంగాలో భాగస్వామ్యం చేయాలి'

మైలార్‌దేవ్‌పల్లి: భారతీయ జనతా పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని చేవెళ్ల బీజేపీ పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. శనివారం అత్తాపూర్ డివిజన్ కార్యవర్గ సమావేశాన్ని హైదర్‌గూడలోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు సాబాద విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు హజరై మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు, యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ, మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీలు నిర్వహించాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్

మణికొండ, ఆగస్టు 10: ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ అన్నారు. శనివారం రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి శ్రీకాంత్ మాట్లాడుతూ 6వ వార్డులో సీసీ రోడ్లు సరిగ్గా లేకపోవడంతో అవి పూర్తిగా గోతులమయంగా మారాయన్నారు.సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కారమయ్యేలా రూ. 15 లక్షలు మంజూరు చేయించామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డి.సుధాకర్, డి.శ్రీనివాస్, డి.రాజేష్, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

నటి లావణ్య త్రిపాఠి సందడి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి శనివారం సందడి చేసింది. వివేకానందనగర్ డివిజన్‌లోని జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన నారాయణీ సిల్క్ షోరూమ్‌ను నిర్వాహకులతో కలిసి లావణ్య త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. సంప్రదాయ వస్త్ర ధారణతో మన సంస్కృతి మరింత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. – మియాపూర్, ఆగస్టు 10

వృద్ధుడు అదృశ్యం

స్వామి (ఫైల్)

ఎర్రగడ్డ, ఆగస్టు 10: మెడికల్ షాపునకు వెళ్లి మందులు తెచ్చుకుంటానని వెళ్లిన వృద్ధుడు తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో అతడి బంధువులు బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. డీఐ భూపాల్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకా రం.. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మం డలం పొలికపహాడ్‌కు చెందిన 62 ఏండ్ల స్వామి బోరబండలోని తన బంధువుల ఇంటికి ఈ నెల 8న వచ్చాడు. కంటిలో నొప్పిగా ఉందని.. మందులు తెచ్చుకుంటానని చెప్పి గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.దీంతో అతడి బంధువులు శనివారం బోర బండ పోలీసులకు ఫిర్యా దు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు డీఐ పేర్కొన్నారు.

వక్ఫ్‌బోర్డు సమస్యలను పరిష్కరించాలి

హిమాయత్‌నగర్,ఆగస్టు10: రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డులో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజింగ్ చైర్మన్ సయ్యద్ ముక్తార్ హుస్సేన్,ఉమ్మడి ఏపీ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎంఏ.సిద్దిఖీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హైదరగూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు సనా ఉల్లా ఖాన్, ఖైరోద్దీన్,ఎండీ.దస్తగిరి,సలీం పాల్గొన్నారు.

స్టేట్ హోం నుంచి బాలిక మళ్లీ అదృశ్యం

వెంగళరావునగర్, ఆగస్టు 10: స్టేట్ హోం నుంచి బాలిక రెండోమారు కూడా అదృశ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం స్టేట్ హోంలో పని చేసే ఆయా అరుణ బాత్రూమ్‌కు వెళ్లిన సమయాన్ని అదునుగా చూసుకుని అక్కడ ఆశ్రయం ప